www.aksharadarbar.com
శుక్రవారం 22, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :46 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 06

జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్‌కు షాక్

- రేపు కాంగ్రెస్‌లోకి చేరనున్న హైదరాబాద్ మేయర్, బీఆర్ఎస్ నేత గద్వాల విజయలక్ష్మి

గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగలనుంది. మేయర్ గద్వాల విజయలక్ష్మి రేపు కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఆమెతో పాటు 10 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో చేరుతున్నారు. దీంతో జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో కాంగ్రెస్ కార్పొరేటర్ల సంఖ్యాబలం పెరగనుంది.

కబ్జాలో పెద్దల హస్తం

- సంస్థలోని ఓ భాగస్వామి ఆయనకు సమీప బంధువు
- ఉన్నతాధికారి చొరవతో ప్రభుత్వంలోని ముఖ్యుల హెల్ప్
- ఆక్రమణకు గురైన కెనాల్ స్థలాన్ని గుర్తించి హద్దులు పెట్టని వైనం
- తాజాగా ఓ మంత్రిని ఆశ్రయించిన డెవలపర్స్ సంస్థ
- 'అక్షరదర్బార్' కథనంతో ఇరిగేషన్ శాఖలో కలకలం

02

డెవలపర్స్ సంస్థకు కాళేశ్వరం ప్రాజెక్టులోని ఓ ఉన్నతాధికారికి లింక్

ఆరెపల్లి వద్ద ఎస్సారెస్పీ కెనాల్ కబ్జా వెనుక ప్రభుత్వంలోని పలువురి పెద్దల పాత్ర ఉన్నట్లు తెలిసింది. కెనాల్ స్థలం కబ్జాదారులైన డెవలపర్స్ సంస్థకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన నీటిపారుదల శాఖలోని ఓ ఉన్నత అధికారికి లింకు ఉన్నట్లు సమాచారం. ఈ సంస్థలోని భాగస్వాముల్లో ఒకరు సదరు ఉన్నత అధికారికి సమీప బంధువు అని తెలిసింది. దీంతో ఆ ఉన్నతాధికారి డెవలపర్స్ సంస్థ కెనాల్ స్థలాన్ని ఆక్రమించిన స్థలంలో నిర్మాణాలకు క్లియరెన్స్ కోసం క్షేత్రస్థాయిలోని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ విషయంలో అప్పట్లో డెవలపర్స్ సంస్థ ఓ ఎమ్మెల్యే ద్వారా కూడా ప్రభుత్వంలోని పెద్దలను కోసం సంప్రదించినట్లు తెలిసింది. వాస్తవం తెలిసిన కిందిస్థాయి ఇంజనీర్లు తప్పు పని చేయడానికి భయపడి వెనకడుగు వేయడం వల్ల క్లియరెన్స్ తాత్కాలికంగా ఆగిపోయింది. అయితే డెవలపర్స్ సంస్థ ఆక్రమించిన కెనాల్ స్థలాన్ని మాత్రం నీటిపారుదల శాఖ అధికారులు గుర్తించి హద్దులు పెట్టకపోవడం, కెనాల్ ను పునరుద్ధరించకపోవటాన్ని ఆయకట్టుదారులు ఇప్పటికీ ప్రశ్నిస్తున్నారు. తాజాగా డెవలపర్స్ సంస్థ ఈ స్థలంలో నిర్మాణాలు చేపట్టేందుకు క్లియరెన్స్ కోసం మళ్లీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. కొద్ది రోజుల క్రితం ఇతర ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రిని కలిసి తమకు క్లియరెన్స్ ఇప్పించాలని కోరటం విశేషం. దీంతో క్లియరెన్స్ కోసం నీటిపారుదల శాఖలోని స్థానిక ఇంజినీరింగ్ అధికారులపై తిరిగి ఒత్తిడి ప్రారంభం కావడం హాట్ టాపిక్ గా మారింది.

–అక్షర దర్బార్, నిఘా విభాగం

ఏసీబీకి చిక్కిన మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

- రూ.19 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి
- డాక్యుమెంట్ రైటర్ల నుంచి తీసుకుంటున్న రూ.1,78,00 మొత్తం స్వాధీనం

4

పోలీసుల అదుపులో సీఐ..

లైంగికదాడి, ఫోక్సో కేసు నమోదు

04

అదే బాటలో కాంగ్రెస్..!?

బీఆర్ఎస్ వ్యూహాన్ని కాంగ్రెస్ అనుసరిస్తుందా..?

- ఇది కాంగ్రెస్ ప్లస్సా.. మైనస్సా?
- బీఆర్ ఎస్ కాంగ్రెస్ లో చేరికలపై సొంత పార్టీలోనే వ్యతిరేకత
- పార్టీ ఫిరాయింపులపై ప్రజల్లో జోరుగా చర్చ..
- హస్తం తీరుపై క్యాడర్ , ప్రజల్లోనూ అసంతృప్తి..
- ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన అవే ముఖాలు..

రోజు రోజుకూ రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరిపోతున్నారు. కనీసం నైతిక విలువలు పాటించడం లేదు. ఇటీవల పరిణామాలు చూస్తుంటే గతంలో బీఆర్ ఎస్ అవలంబించిన విధానాన్నే కాంగ్రెస్ అనుసరిస్తుందని ప్రజలు, సొంత పార్టీలోనే చర్చ జరుగుతున్నది. టికెట్ల కోసం కొందరు, ఆస్తులను కాపాడుకునేందుకు మరికొందరు, పదవుల కోసం ఇంకొందరు ఇలా ఎవరికి వారు స్వార్థంతో పార్టీ మారిపోతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి జంప్ అవుతున్నారు. ప్రస్తుత రాజకీయాల్లో నాయకులు వ్యవహరిస్తున్న తీరు చూసి జనం ఛీ కొడుతున్నారు. ఈ ముఖాలను చూడలేకనే ఎన్నికల్లో ఓడిస్తే మళ్లీ పార్టీలు మారి మరో కండువా కప్పుకొని ప్రజల వద్దకు నిసిగ్గుగా వెళ్లిందుకు సిద్ధమవుతున్నారు.

–అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

02

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కబ్జాలో పెద్దల హస్తం

- డెవలపర్స్ సంస్థకు కాళేశ్వరం ప్రాజెక్టులోని ఓ ఉన్నతాధికారికి లింక్
- సంస్థలోని ఓ భాగస్వామి ఆయనకు సమీప బంధువు
- ఉన్నతాధికారి చొరవతో ప్రభుత్వంలోని ముఖ్యుల హెల్ప్
- ఆక్రమణకు గురైన కెనాల్ స్థలాన్ని గుర్తించి హద్దులు పెట్టని వైనం
- తాజాగా ఓ మంత్రిని ఆశ్రయించిన డెవలపర్స్ సంస్థ
- 'అక్షరదర్బార్' కథనంతో ఇరిగేషన్ శాఖలో కలకలం

అక్షర దర్బార్, నిఘా విభాగం:

ఆరెపల్లి వద్ద ఎస్సారెస్పీ కెనాల్ కబ్జా వెనుక ప్రభుత్వంలోని పలువురి పెద్దల పాత్ర ఉన్నట్లు తెలిసింది. కెనాల్ స్థలం కబ్జాదారులైన డెవలపర్స్ సంస్థకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన నీటిపారుదల శాఖలోని ఓ ఉన్నత అధికారికి లింకు ఉన్నట్లు సమాచారం. ఈ సంస్థలోని భాగస్వాముల్లో ఒకరు సదరు ఉన్నత అధికారికి సమీప బంధువు అని తెలిసింది. దీంతో ఆ ఉన్నతాధికారి డెవలపర్స్ సంస్థ కెనాల్ స్థలాన్ని ఆక్రమించిన స్థలంలో నిర్మాణాలకు క్లియరెన్స్ కోసం క్షేత్రస్థాయిలోని ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ విషయంలో అప్పట్లో డెవలపర్స్ సంస్థ ఓ ఎమ్మెల్యే ద్వారా కూడా ప్రభుత్వంలోని పెద్దలను కోసం సంప్రదించినట్లు తెలిసింది. వాస్తవం తెలిసిన కిందిస్థాయి ఇంజినీర్లు తప్పు పని చేయడానికి భయపడి వెనకడుగు వేయడం వల్ల క్లియరెన్స్ తాత్కాలికంగా ఆగిపోయింది. అయితే డెవలపర్స్ సంస్థ ఆక్రమించిన కెనాల్ స్థలాన్ని మాత్రం నీటిపారుదల శాఖ అధికారులు గుర్తించి హద్దులు పెట్టకపోవడం, కెనాల్ ను పునరుద్ధరించకపోవటాన్ని ఆయకట్టుదారులు ఇప్పటికీ ప్రశ్నిస్తున్నారు. తాజాగా డెవలపర్స్ సంస్థ ఈ స్థలంలో నిర్మాణాలు చేపట్టేందుకు క్లియరెన్స్ కోసం మళ్లీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. కొద్ది రోజుల క్రితం ఇతర ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రిని కలిసి తమకు క్లియరెన్స్ ఇప్పించాలని కోరటం విశేషం. దీంతో క్లియరెన్స్ కోసం నీటిపారుదల శాఖలోని స్థానిక ఇంజినీరింగ్ అధికారులపై తిరిగి ఒత్తిడి ప్రారంభం కావడం హాట్ టాపిక్ గా మారింది.

వరంగల్ మహానగరంలో వరంగల్ – ములుగు జాతీయ రహదారిని అనుకుని ఆరెపల్లి వద్ద ఓ డెవలపర్స్ సంస్థ టవర్స్ నిర్మాణం కోసం ఎస్సారెస్పీ డీబీఎం–30 కెనాల్ పూడ్చివేయడం, ఆక్రమించుకున్న స్థలంలో నిర్మాణాలు

చేపట్టేందుకు క్లియరెన్స్ కోసం ప్రయత్నిస్తుండటం, ఇరిగేషన్ శాఖలోని కొందరు అధికారులు కబ్జాదారులకు సహకరిస్తుండటంపై గురువారం 'కెనాల్ కబ్జా' శీర్షికన 'అక్షర దర్బార్' పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం నీటిపారుదల శాఖలో కలకలం సృష్టించింది. ఎస్సారెస్పీ స్థలాన్ని డెవలపర్స్ ఆక్రమించుకోవడం, అంతా తెలిసి కూడా ఇరిగేషన్ శాఖ అధికారులు కెనాల్ కబ్జాపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర చర్చనీయమైంది. తమకు అందిన ఫిర్యాదులపై ప్రభుత్వంలోని నిఘా విభాగాల అధికారులు ఈ కెనాల్ కబ్జాపై రంగంలోకి దిగారు. శుక్రవారం తమ నెట్ వర్క్ ద్వారా కెనాల్ పూడ్చివేత అంశంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిసింది. డెవలపర్స్ సంస్థకు ఆరెపల్లి వద్ద మెయిన్ రోడ్డు ను అనుకొని ఉన్న స్థలం ఎంత? ఆ స్థలంలో గతంలో ఉన్న కాలువ పొడవు, వెడల్పు ఎంత? ఆక్రమణకు గురైన కెనాల్ విస్తీర్ణం ఎంత ఉంటుంది? అనే సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది. ఇక్కడ గజానికి రూ.30 వేల పైగానే మార్కెట్ విలువ ఉన్నట్లు గుర్తించారు. ఈ లెక్కన ఆక్రమణ గురైన కెనాల్ స్థలం విలువ రూ.9 కోట్లకు పైనే ఉంటుందనే అంచనాకు వచ్చినట్లు సమాచారం. డెవలపర్స్ సంస్థలో భాగస్వాములెవరని తెలుసుకునే క్రమంలో ఈ సంస్థ భాగస్వాముల్లో ఒకరు ఇటీవలి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక భూమిక వహించిన ఓ ఉన్నతాధికారి సమీప బంధువు అనేది బయటపడినట్లు తెలిసింది. అనేక ఆరోపణలతో ఈ ఉన్నతాధికారిపై ఇటీవల వేటు పడింది. ఆయన ఆదేశాలతో స్థానిక ఇరిగేషన్ శాఖ అధికారి ఒకరు 'హర్షం'తో క్లియరెన్స్ కోసం తన వంతు సహకారం అందించినట్లు తెలుస్తుంది. ఇప్పటికీ అదే అధికారి ఇక్కడ పనిచేస్తూ డెవలపర్స్ సంస్థకు అన్నీ తానై హెల్ప్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ కెనాల్ కబ్జాపై తమ దృష్టికి వచ్చిన వివరాలతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపే పనిలో నిఘా విభాగాల అధికారులు ఉన్నట్లు సమాచారం.

తాజాగా ఓ మంత్రి వద్దకు...

కొంతకాలం స్తబ్దతగా ఉన్న డెవలపర్స్ తాజాగా ఇతర ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రిని సంప్రదించి ఆరెపల్లి వద్ద ఆగిపోయిన తమ నిర్మాణాల కోసం క్లియరెన్స్ ఇప్పించాలని కోరినట్లు తెలిసింది. ఈ మేరకు తమ స్థలంలో ఎస్సారెస్పీ కెనాల్ స్థలం కలవలేదని, క్లియరెన్స్ కోసం ఇరిగేషన్ ఇంజనీర్లకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో క్లియరెన్స్ అంశాన్ని పరిశీలించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు అందినట్లు తెలిసింది. డెవలపర్స్ సంస్థ నిర్మాణాలు చేపట్టే స్థలంలో ఉన్న కెనాల్ పూడ్చివేతకు గురైందని, స్థలం ఆక్రమణకు గురైందని గతంలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన నీటిపారుదల శాఖ అధికారుల్లో కొందరు ఇప్పుడు కూడా ఇక్కడ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. డెవలపర్స్ సంస్థ పూడ్చివేసిన కెనాల్ స్థలానికి సంబంధించి భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం కూడా చెల్లించినట్లు నివేదికలో తెలిపారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న అదే ఇంజనీరింగ్ అధికారులకు ఇప్పుడు క్లియరెన్స్ పరిశీలించాలని ఆదేశాలు రావడంతో అయోమయ పరిస్థితికి దారి తీసింది. ఈ సంస్థకు క్లియరెన్స్ విషయంలో గతంలో స్థానిక ఇరిగేషన్ అధికారుల్లో ఒకరిద్దరిపై బదిలీ వేటు పడింది. ఇప్పుడు కూడా తిరిగి అదే పరిస్థితి పునరావృతం కానుందా అనే చర్చ ఇంజనీరింగ్ వర్గాల్లో జరుగుతుంది. ఏది ఏమైనా క్లియరెన్స్ ఇచ్చి ఇబ్బందుల్లో పడడానికి సుముఖంగా లేమని, బదిలీ చేస్తే ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడానికి సిద్ధమని ఇంజనీరింగ్ అధికారులు కొందరు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. అయితే ఏం జరుగనుందనేది వేచి చూడాల్సిందే.

టేల్యాండ్ ఆయకట్టు...

డెవలపర్స్ పూడ్చి వేసిన కెనాల్ కింది భాగాన కొన్ని వందల ఎకరాల ఆయకట్టు ఉందని రైతులు చెబుతున్నారు. కొద్ది నెలల క్రితం ఆయకట్టుదారులు డెవలపర్స్ సంస్థ కెనాల్ ను పూడ్చివేయడం వల్ల తమ ఆయకట్టుకు ఎస్సారెస్పీ నీరు రావడం లేదని, ఎస్సారెస్పీ ఉన్నతాధికారులను కలిశారు. కబ్జా పాలైన కెనాల్ స్థలాన్ని గుర్తించి కెనాల్ ను పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం కాలువల ద్వారా ఎస్సారెస్పీ జలాలను చెరువుల్లో నింపుతున్నందున హసన్ పర్తి మండలంలోని వంగ పహాడ్ గ్రామం చెరువులోకి ఈ కెనాల్ ద్వారే నీరు రావాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికీ ఆయకట్టుదారులు ఎస్సారెస్పీ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా పెద్దల పాత్ర ఉండటం వల్ల చర్యలు లేవు. ఇప్పటికైనా కెనాల్ పునరుద్ధరించాలని ఆయకట్టుదారులు కోరుతున్నారు.

అదే బాటలో కాంగ్రెస్!?

- బీఆర్ఎస్ వ్యూహాన్ని కాంగ్రెస్ అనుసరిస్తుందా..?
- ఇది హస్తం పార్టీకి ప్లెస్సా.. మైనస్సా?
- బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలపై సొంత పార్టీలోనే వ్యతిరేకత
- పార్టీ ఫిరాయింపులపై ప్రజల్లో జోరుగా చర్చ..
- హస్తం తీరుపై క్యాడర్, ప్రజల్లోనూ అసంతృప్తి..
- ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అవే ముఖాలు..
- ఛీ కొడుతున్న జనం..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

రోజు రోజుకూ రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరిపోతున్నారు. కనీసం నైతిక విలువలు పాటించడం లేదు. ఇటీవల పరిణామాలు చూస్తుంటే గతంలో బీఆర్ఎస్ అవలంబించిన విధానాన్నే కాంగ్రెస్ అనుసరిస్తోందని ప్రజలు, సొంత పార్టీలోనే చర్చ జరుగుతోంది. టికెట్ల కోసం కొందరు, ఆస్తులను కాపాడుకునేందుకు మరికొందరు, పదవుల కోసం ఇంకొందరు ఇలా ఎవరికి వారు స్వార్థంతో పార్టీ మారిపోతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి జంపు అవుతున్నా రు. ప్రస్తుత రాజకీయాల్లో నాయకులు వ్యవహరిస్తున్న తీరు చూసి జనం ఛీ కొడుతున్నారు. ఈ ముఖాలను చూడలేకనే ఎన్నికల్లో ఓడిస్తే మళ్లీ పార్టీలు మారి మరో కండువాతో ప్రజల వద్దకు నిసిగ్గుగా వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

అధికారం లేకపోతే ఆగలేరా..?

రాజకీయాల్లో రోజురోజుకూ నైతిక విలువలు పడిపోతున్నాయి. అధికారం లేకపోతే ఒక్క క్షణం ఆగలేకపోతున్నారు. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన పార్టీ అధికారం కోల్పోతే అండగా ఉండాల్సింది పోయి.. క్షణం ఆలోచించకుండా అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో చేరుతున్నారు. కౌన్సిలరు నుంచి మొదలు కొని చైర్మన్ వరకు సర్పంచు నుంచి ఎమ్మెల్యేల వరకూ అదే ధోరణి.. ఇటీవల వరంగల్ జిల్లా నర్సంపేటలో పార్టీ మారిన ఓ నేతను మహిళా నేత చెప్పు తీసుకొని కొట్టింది. ఇది నాయకులకు గుణం పాఠం కావాలి. కానీ, సిగ్గులేని నాయకులకు ఇవేం పట్టడం లేదు. అధికార దాహంతో పార్టీ మారిపోతున్నారు.

చేరికలు కాంగ్రెస్ పార్టీకి ప్లస్సా.. మైనస్సా..?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల బీఆర్ఎస్ నుంచి చాలా మంది కాంగ్రెస్ లోకి వెళ్లారు. గతంలో బీఆర్ఎస్ కూడా రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు గేట్లు ఓపెన్ చేసి విచ్చలవిడిగా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని చేర్చుకున్నది. అదే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపించింది. గులాబీ పార్టీ ఓటమికి కారణమైంది. ప్రస్తుతం కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ వ్యూహాన్ని అనుసరిస్తోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వరంగల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ టికెట్ ఆశించారు. కానీ, బీఆర్ఎస్ అనూహ్యంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కావ్యకు ఇచ్చింది. దీంతో కలత చెందిన దయాకర్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన కాంగ్రెస్ నుంచి వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆయన పేరు పరిశీలనలో ఉంది. అయితే, అదే పార్టీ నుంచి దొమ్మాటి సాంబయ్యతోపాటు మరికొంత మంది పోటీలో ఉన్నారు. మొన్నటి వరకు దొమ్మాటి సాంబయ్యకు టికెట్ వస్తుందని అందరూ భావించినా అనూహ్యంగా దయాకర్ పేరు తెరపైకి రావడంతో సొంత పార్టీలోనే విమర్శలకు దారితీసింది. బీఆర్ఎస్‌లో సీటు దక్కని వ్యక్తికి కాంగ్రెస్ నుంచి ఎలా ఇస్తారని సొంత పార్టీలో నేతలే వ్యతిరేకిస్తున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ మేయర్ గుండు సుధారాణి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అయితే, ఆమెకు, కార్పొరేటర్లకు మధ్య గ్యాప్ ఉండటంతో ఆమె చేరిక కొంత ఆలస్యమవుతున్నది. అదే విధంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులు సైతం కాంగ్రెస్ పంచన చేరుతుండటంతో ప్రజల్లో చర్చ మొదలైంది. అధికారం లేకపోతే ఆగలేరా..? రాజకీయా జీవితాన్ని ఇచ్చిన పార్టీకి దూరమవుతారా అని ప్రశ్నిస్తున్నారు. అయితే, చేరికల వల్ల కాంగ్రెస్ కు లాభం కంటే నష్టమే ఎక్కువని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కవితకు బెయిల్
నిరాకరించిన సుప్రీం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితురాలిగా ఈడీ ఆమెను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తనపై ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్ ను క్వాష్ చేయాలని, బెయిల్ ఇవ్వాలని కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ధర్మాసనం ఆమెకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. పిటిషనర్ ఎవరైనా తాము ఏకరీతి విధానాన్ని అవలంభిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. బెయిల్ కోసం నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించడాన్ని అంగీకరించేదిలేదని స్పష్టం చేసింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్ళాలని సూచించింది. కాగా, చట్టవిరుద్ధంగా అరెస్టు చేశారని, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడ్డారని కవిత తరుపు లాయర్ కపిల్ సిబాల్ వాదించగా.. కేవలం రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలపైనే విచారణ చేపడుతామని ధర్మాసనం పేర్కొంది. ఇదే విషయంలో దాఖలైన మరో పిటిషన్ తో కలిపి విచారణ చేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఈడీకి నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం కేసు మెరిట్స్ లోకి వెళ్లమని తేల్చిచెప్పింది.

ఎండుతున్న
పంటలు..!

- నీరు లేక బోసిపోయిన కాలువలు
- బావుల్లో అడుగంటిన భూ గర్భ జలాలు..
- ఎండిపోయిన చెరువులు ..
- దిక్కు తోచని స్థితిలో రైతన్నలు..
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు..

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సాగునీరు లేక వరి పొలాలు ఎండుతున్నాయి. మండలంలో చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఒక్క తిరుమలగిరి గ్రామంలోనే భూగర్భ జలాలు అడుగంటడంతో సుమారు 150 ఎకరాల పైన వరి పంట ఎండిపోయిందని రైతులు కంటతడి పెడుతున్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి పంట కళ్ల ముందే ఎండిపోయి తీరని వ్యథ మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలగిరి గ్రామంలో లక్ష్మీ దేవి కుంట, పెద్దమ్మ కుంట, వెంకటాద్రి కుంట కిందనే సుమారు 150 ఎకరాల పైనే వరి సాగు చేశారు. ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక నీటి కొరత ఏర్పడింది. కుంటలకు కెనాల్ ద్వారా ప్రతి సంవత్సరం వేసవిలో నీరు వదలడంతో కుంటలు, చెరువులు ఉప్పొంగి పొలాలు పండి రైతులకు బుక్కెడు బువ్వ చేతికందేది. ఈసారి కెనాల్ ద్వారా నీళ్లు రాక, భూగర్భ జలాలు అడుగంటి బావుల్లో, బోర్లలో చుక్క నీరు లేక జలాలు అడుగంటి పొట్ట దశలో నీరు అందక పొలాలు ఎండి తీరని నష్టం కలిగి రైతులు అల్లాడుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి కాల్వలపై దృష్టి సారించి నీళ్లు వదిలి చెరువులను నింపాలని రైతులు కోరుతున్నారు.

పెట్టుబడి, శ్రమ వృథా..
దేష్మి, సాంబయ్య, కౌలు రైతు, పెద్దమ్మ కుంట చెరువు

వరి సాగు కోసం వెచ్చించిన సొమ్ము, కుటుంబ సభ్యుల శ్రమ వృథా అయింది. ప్రతి సంవత్సరంలానే ఈసారి కూడా రెండు ఎకరాలు కౌలు తీసుకొని వరి సాగు చేశా. నీళ్లు లేక కళ్ల ముందే ఎండిపోతోంది. ఇలా అవుతుందని అనుకోలేదు. మొత్తం ఎండిపోయింది. సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లింది.

రెండు ఎకరాల్లో పంట ఎండింది..
నిమ్మల మొగిలి, రైతు వెంకటాద్రి కుంట చెరువు

మూడు ఎకరాల్లో వరి సాగు చేశా.. భూగర్భ జలాలు అడుగంటడంతో రెండెకరాల్లో పొలం ఎండింది. చేసేది ఏమీ లేక గొర్రెల మేతకు వదిలేశా.. ఈ ప్రాంతం వ్యవసాయానికి వెంకటాద్రి కుంట చెరువు నీరే ఆధారం.. చెరువు నిండుగా ఉంటే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రభుత్వం ఆదుకోవాలి.

ఆకాశవాణిలో
నాచినపల్లి విద్యార్థులు

ఆకాశవాణి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

దుగ్గొండి : అంతర్జాతీయ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని నాచినపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఆకాశవాణి వరంగల్ ద్వారా ప్రసారమయ్యే చిన్నారి లోకం కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వెలిదండి సుమలత ఆధ్వర్యంలో పాల్గొన్నారు. జలమే జీవనం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. 'నదీమ తల్లి నీకు వందనం' నాటకం, నీరే కదా నాగరికతకు మూలం అంటూ పాటలు, భూమాత మనోవేదన ఏకపాత్రాభినయనం, నీటిపై కవితలు వంటి కార్యక్రమాలతో చైతన్యపరిచారు. కాగా, కార్యక్రమం శనివారం ఉదయం 9:30 గంటలకు ప్రసారమవుతుందని ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీనివాస్, మాధవి, సుధీర్ కుమార్, మాధవరావు ,కమల, నాగరాజు, ప్రదీప్ కుమార్, అనురాధ అభినందించారు.

జెట్ విమానం
సమాచారం మిల్ గయా

గాలిలో చక్కర్లు కొడుతున్న జెట్ విమానం

అక్షర దర్బార్, మల్హర్ : గత నాలుగు రోజులుగా మల్హర్, మంథని, కాటారం, టేకుమట్ల మండలాల పరిధిలో ఆకాశంలో అత్యంత సమీపంలో చక్కర్లు కొడుతున్న జెట్ విమానం ప్రజలను అయోమయానికి గురి చేసిన విషయం విధితమే. అయితే జెట్ విమానంపై అధికారులు అరా తీయగా ఎట్టకేలకు సమాచారం దొరికింది. ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని కాంకేడ్ ఎయిర్ పోర్ట్ అకాడమీలో పెట్టిన ట్రెనింగ్ నేపథ్యంలో జెట్ విమానం శిక్షణలో భాగంగా ఎత్తు తక్కువ తోపాటు దగ్గర పరిసరాల ప్రాంతాల్లో శిక్షణ పొందేవారు వెళ్తున్నట్లుగా పేర్కొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి రెవెన్యూ, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులను మరమ్మతులు చేయాలని సూచించారు. నీటి సరఫరాలో సమస్యలు వస్తే తక్షణమే ఎంపీడీవోలకు సమాచారం అందించాలని ఆదేశించారు. నీటి వృథాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని చెప్పారు. సమావేశంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మీ, డీపీవో నారాయణరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, జిల్లా ఉద్యాన అధికారి సంజీవ రావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

మందపల్లిలో ఘనంగా
స్వయం పాలనా దినోత్సవం

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని మందపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కాగా, హెచ్ఎంగా ఏసిక సాత్విక్, సర్పంచుగా మార్త ఆకాష్, ఎస్ఎంసీ చైర్మన్ గా వరికెల సంజన, ఉపాధ్యాయులుగా మాతంగి అక్షిత్, తుమ్మలపల్లి అశ్లేష, పెండ్యాల వర్షిత్, ఏసిక శ్రీరామ్, అటెండర్ గా మొలుగూరి చిన్ని వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయురాలు అప్పాల నిర్మల పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

బీఆర్ఎస్ వ్యూహం ఇదేనా..?

- ఇప్పటి వరకు 13 మంది గులాబీ అభ్యర్థుల ప్రకటన..
- గెలుపే లక్ష్యంగా ముందుకు..
- నాలుగు స్థానాలకు ఖరారు కాని అభ్యర్థులు..

అక్షర దర్బార్, హైదరాబాద్: పార్లమెంట్ఎన్నికల షెడ్యూల్ప్రకటించడంతో పార్టీలు అభ్యర్థుల ప్రకటనలో తలమునకలయ్యాయి. ఇందులో భాగంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యూహాలకు పదును పెట్టారు. అయితే, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే బీఆర్ఎస్అభ్యర్థులను ప్రకటిస్తూ ఆయా పార్లమెంట్పరిధిలో ప్రచారం చేసుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 17 స్థానాలు ఉండగా.. 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. చేవెళ్లకు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వరంగల్ డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్గిరి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ ఆత్రం సక్కు, జహీరాబాద్ గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ బోయినిపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి కొప్పుల ఈశ్వర్, మహబూబ్నగర్ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం నామా నాగేశ్వర రావు, మహబూబాబాద్ మాలోత్ కవిత, మెదక్ వెంకట్రామిరెడ్డి, నాగర్ కర్నూలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ప్రకటించింది.

వ్యూహాత్మకంగా అభ్యర్థుల ప్రకటన..

బీఆర్ఎస్ నాయకులు పలువురు ఇప్పటికే కారు దిగి హస్తం గూటికి చేరుకుంటుండగా.. గులాబీ అధినేత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పార్టీలో వలసలను నివారించలేకపోయినా.. పార్లమెంట్ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ఆశించి భంగపడినవారికి.. కొన్ని చోట్ల ఎంపీ టికెట్ఇచ్చారు. ఇప్పటికే కొన్నిస్థానాల్లో అభ్యర్థులను ప్రకటించి అందరి కంటే ముందుగానే ప్రచారానికి తెర తీశారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంద క్రిష్ణ మాదిగ

మాదిగల ఎదుగుదలకు కడియం శ్రీహరే అడ్డు..

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: మాదిగల ఎదుగుదలను అడ్డుకున్నది స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ బిడ్డగా ఈజిల్లాకు చెందిన వాడిగా ఇక్కడ రాజకీయాల గురించి మాట్లాడుతున్నాను. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్నది, అణిచివేసింది శ్రీహరే నని ధ్వజమెత్తారు. 40 ఏళ్లుగా కడియం శ్రీహరి మాదిగ అని చెప్పుకుంటూ పైకి వచ్చాడని పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారిని అవసరానికి వాడుకున్నాడు తప్ప వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను రాజకీయ కుట్రలతో కడియం మోసం చేశాడని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ నుంచి ఉప ముఖ్యమంత్రి స్థాయికి తాటికొండ రాజయ్య ఎదగడం మాదిగలకు గర్వకారణమని అన్నారు. రాజయ్యకు మళ్ళీ కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చేవారు కానీ కడియం శ్రీహరి వల్లే రాజయ్యను భర్తరఫ్ చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఏసీబీ అధికారులకు పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడిలో ఆమెతో పాటు అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ ఆలేటి వెంకటేష్ పట్టుబడ్డారు. దంతాలపల్లికి చెందిన వ్యాపారి గూడగాని హరీష్ తన భూమి రిజిస్ట్రేషన్ కోసం వెళ్లగా సదరు అధికారులు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రూ.19,200 వెంకటేష్ ద్వారా సబ్ రిజిస్ట్రార్ కు చేరవేస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వారి వద్ద దస్తావేజు లేఖర్లు అందించిన రూ. 1.72 లక్షలు గుర్తించారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తస్లీమా ములుగు, భూపాలపల్లి సబ్ రిజిస్ట్రార్ గా గతంలో పనిచేశారు. సమాజసేవ కార్యక్రమాలు, పొలం పనులు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించిన తస్లీమా ఏసీబీ అధికారులకు చిక్కడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

అక్రమ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: గ్రేటర్ పరిధిలో అక్రమంగా వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న హెచ్చరించారు. నగర పరిధిలోని 31వ డివిజన్ శాయంపేట రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 350, 351లో అనుమతులు లేకుండా అక్రమంగా చేసిన లే అవుట్ ను పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీల్ ఆధ్వర్యంలో డీఆర్ఎఫ్ సిబ్బంది జేసీబీ, డోజర్ సాయంతో మట్టి రోడ్లు, హద్దురాళ్లను తొలగించారు. వెంచర్ వేసిన వారికి నోటీసులు జారీ చేశారు.

భూమి రిజిస్ట్రేషన్ కు రూ.4.50లక్షలు వసూలు..

- రైతును మోసం చేసిన రెవెన్యూ సిబ్బంది
- మనస్థాపంతో రైతు ఆత్మహత్య
- మృతదేహంతో బంధువులు ఆందోళన

అక్షర దర్బార్, వరంగల్ ప్రతిని : భూమి రిజిస్రేషన్ కోసం రూ.4.50లక్షలు లంచం ఇచ్చి చివరకు తాను మోసపోయానని గ్రహించిన రైతు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మృతదేహంతో తహసీల్దార్ కార్యాలయం వద్ద మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. జనగామ జిల్లా బచ్చనపేట మండలం పడమటి కేశవాపురంలో 1.20ఎకరాల భూమి రిజిస్రేషన్ కోసం సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్ ను రైతు రఘుపతి ఆశ్రయించారు. రెండేళ్ల క్రితం డబ్బులు ఇచ్చి వారి చుట్టూ తిరుగుతున్నాడు. వారు రేపు మాపు అంటూ, ఏవో కారణాలు చెపుతూ నెట్టుకువస్తున్నారు. అప్పుగా తెచ్చి డబ్బులు ఇచ్చిన రైతుకు వడ్డీ కష్టాలు మొదలైనాయి. తన డబ్బులు తనకు ఇవ్వాలని వారిని కోరగా, డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురైన రైతు శుక్రవారం వ్యవసాయ భూమి వద్ద ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బంధువులు మృతదేహంతో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన తెలిపారు.

లారీ డ్రైవర్ ను నగ్నంగా చితకబాదిన ఘటనలో పోలీసులపై వేటు..

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ఇసుక మామూల్లు ఇవ్వనందుకు లారీ డ్రైవర్ ను పోలీసులు బట్టలూడదీసి కొట్టిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో కేసముద్రం పీఎస్ లో పని చేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల ఆ ఇద్దరు కానిస్టేబుళ్లు ఓ ఇసుక లారీ డ్రైవరును ఘోరంగా నడి రోడ్డుపై బట్టలు ఊడదీసి కొట్టడం చర్చనీయాంశమైంది. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ఎస్పీకి ఫిర్యాదు వెళ్లడంతో ఆ ఇద్దరిని సస్పెండ్ చేశారు.

అన్నదాతల ఆందోళన

పోలీసుల జోక్యంతో కోల్డ్ స్టోరేజీకి చేరిన మిర్చి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వివిధ ప్రాంతాల నుంచి వ్యవసాయ మార్కెట్ కి వచ్చిన అన్నదాతలు ఆందోళన చేపట్టారు. మిర్చి పంటకు సరైన ధర లేకపోవడంతో తెచ్చిన పంటను కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచడానికి రైతులు మొగ్గు చూపారు. దీంతో కోల్డ్ స్టోరేజీల వద్ద మిర్చి వాహనాలు బారులు తీరాయి. ఇదే సమయంలో కొందరు కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు కుమ్మక్కై మిర్చిని కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచడానికి వీలు లేకుండా రైతులను అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన అన్నదాతలు కోల్డ్ స్టోరేజీ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. ఖరీదుదారులు కోల్డ్ స్టోరేజీలను ఆక్రమించుకొని రైతులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. దోపిడీని వెంటనే అరికట్టాలని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. పోలీసులు జోక్యం చేసుకుని కొంత మిర్చి పంటను కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవడంతో రైతుల అక్కడి నుంచి వెళ్లిపోయారు.

పోలీసుల అదుపులో సీఐ..

లైంగికదాడి, ఫోక్సో కేసు నమోదు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: లైంగికదాడికి పాల్పడిన ఓ పోలీస్ ఇన్ స్పెక్టర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ(కేయూ) పోలీస్ స్టేషన్ లో 2022లో ఎస్సైగా సంపత్ విధులు నిర్వర్తించారు. ఆ సమయంలో పీఎస్ పరిధిలో ఓ మహిళతో ఆయనకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయమై అప్పట్లో సదరు మహిళ భర్త వరంగల్ సీపీకి ఫిర్యాదు చేశారు. దీంతో సంపత్ పై బదిలీ వేటు పడింది. హెడ్

క్వార్టర్ కు అటాచ్ అయ్యారు. ఆ తర్వాత సంపత్ సీఐగా పదోన్నతి పొందారు. ఖమ్మం జిల్లాలో కొంతకాలం పనిచేసిన ఆయన బదిలీపై భూపాలపల్లికి వచ్చారు. ప్రస్తుతం భూపాలపల్లిలో సైబర్ క్రైమ్ విభాగంలో ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గతంలో తనకు పరిచయమైన సదరు మహిళతో అక్రమ సంబంధం కొనసాగించడంతో పాటు ఆమె కూతురుపై లైంగికదాడికి పాల్పడ్డాడు. దీంతో సీఐ సంపత్ పై సదరు మహిళ కేయూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సీఐ సంపత్ పై కేయూ పోలీసులు లైంగికదాడి, ఫోక్సో కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. కాగా, సంపత్ ను కోర్టులో హాజరు పరుచనున్నట్లు కేయూ పోలీసులు తెలిపారు.